




# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 5 | ఆగస్టు | 2026 | పేజీలు 10 | www.manamepaper.com


# మురిపిస్తున్న మూసి!

15230 ఎకరాలకు ముగ్గురే లస్కర్లతో నెట్టుకొస్తున్న వైనం

మూసి కెనాల్ పరిధిలో అల్లాడు తున్న అన్నదాతలు

ఆందోళన చెందుతున్న రైతుల ఆగ్రహం

చివరి భూములకు చేరని సాగునీరు

40వ డిస్ట్రిబ్యూటర్ వరకు నీళ్లు ఇవ్వాలని సాగుదారుల డిమాండ్

## నీళ్లున్నా రైతులకు ఫలితం శూన్యం

## ఎడమ ఆయకట్ట దారులపొలాల అరణ్య రోదన

**మూసి ప్రాజెక్టు ఆయకట్టు దారుల పరిస్థితి అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్న చందంగా మారింది.. మూసి ప్రాజెక్టులో నీళ్లు ఉన్నా రైతుల పొలాలకు పూర్తి స్థాయి నీరు అందక అల్లాడుతున్న వైనం ఇది. ఈ ఆయకట్టు కింద సుమారు 22 గ్రామాలు ఉండగా ఇందులో 15.230. ఎకరాలలో పది సంవత్సరం వ్యవసాయ సాగు విస్తీర్ణం అవుతుంది.. ఈ నేపథ్యంలో మూసి ఎడమ కెనాల్ సాగు నీటి విడుదల పై ఆధారపడి పంటలు సాగు చేసే రైతుల విషయంలో నీటిపారుదల శాఖ అధికారులు ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు ఆకట్టుదారులను నట్టేట ముంచే పరిస్థితి ఏర్పడింది.**



సూర్యాపేట ఆగస్టు 04 (మనం ప్రతినిధి) : ముఖ్యంగా ఇరిగేషన్ శాఖలో మూసి ఎడమ కాలువ ఆయకట్టు కింద పనిచేసే లస్కర్ సిబ్బంది కొరతతో వేలాది ఎకరాల ఆయకట్టు పరిస్థితిని అగంగాచారంగా తయారైంది.. దీంతో రైతన్నలు తాము ఎదుర్కొంటున్న పరిస్థితిని చూసి ఆయకట్టుదారులు లబోదిబోమంటున్నారు... ఈ ఆయకట్టు ప్రాంత అన్నదాతలకు సంబంధించి ముఖ్యంగా చివరి భూముల సాగు రైతులు ఆవేదన వర్ణనాతీతంగా మారింది.. నీళ్లు పూర్తిస్థాయిలో వ్యవసాయ సాగుకు

- మిగతా 2లో..



# పారదర్శకంగా భూ రీసర్వే

కలెక్టర్ బి.చంద్రశేఖర్

నల్లగొండ, ఆగస్టు 4( మనం ప్రతినిధి) : .గ్రామ శివారు భూములు, గ్రామ కంఠం భూములు, ప్రభుత్వ భూములు, రైతుల పట్టా భూములు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ భూముల సర్వే

- మిగతా 2లో..

# తల్లి బిడ్డల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి జిల్లా రెస్ట్ 4 (మనం ప్రతినిధి) : అంగన్వాడీ కేంద్రానికి వచ్చే తల్లి,బిడ్డల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని అంగడి బజార్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రం-3 ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శిం చారు. ఈ



- మిగతా 2లో..

# మురిపిస్తున్న మూసి

మొదటి పేజీ తరువాయి

అందక ఎండిపోతున్న ఆయకట్టును చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. విషయంలోకి వెళ్తే ... మూసి ఎడమ కెనాల్ పరిధిలో దాదాపు 15 .230 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించి ఉంది. ఈ కెనాల్ పరిధి ఇరిగేషన్ శాఖ అధికారులు ముగ్గురు లస్కర్లు తోని మాత్రమే తమ విధి నిర్వహణనుకొనసాగిస్తున్నారు. దాదాపుగా 40కిలోమీటర్ల పొడవునా ఉన్న ఈ కెనాల్ ద్వారా నీటి పారుదల పర్యవేక్షణ చేసేందుకు కేవలం ముగ్గురు లష్కలను మాత్రమే విధుల్లో నియమించి కెనాల్ పర్యవేక్షణను చేసేందుకు అటు ప్రభుత్వం... ఇటు అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం కనీసం 15.230. ఎకరాలకు సాగునీరు అందించాలంటే కెనాల్ పై విధులు నిర్వహించేందుకు పది మంది లస్కర్లు అవసరం ఉంటుందని రైతులు చెప్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారులు గాలికి వదిలేయడంతో ఆయకట్టు రైతుల అవస్థలు వర్ణనాతీతం గ మారి ఆయకట్టుదారులను ఆరిగోస పెట్టిస్తుంది.. లస్కర్ సిబ్బంది కొరత కారణంగా కెనాల్ లో అక్కడక్కడ లీకేజీలు, కాలువలో గుండ్లు ఇతర అడ్డంకులు ఆయకట్టు దారుల కంట కన్నీటిని వలికిస్తున్నాయి. దీంతో లీకేజీలను సరిచేయలేకపోతున్నా కారణంగా తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆయకట్టు సాగు రైతులు వాపోతున్నారు. ఈ కెనాల్ ఆయకట్టు పరిధిలో సోలిపేట. రామచంద్రపురం. ఎండ్లపల్లి రామారం రత్నపురం టేకుమట్ల రాయని గూడె కేటీ అన్నారం. భీమారం కడ కడ బీబీ గూడెం తో పాటు వివిధ తండాలు. వీటితో పాటు చివరి ఆయకట్టు భూములైన.. సింగిరెడ్డిపాలెం, ఇమాంపేట, తాళ్లకంపాడు, అనంతారం, అనాజిపురం నాగులపాడు గ్రామాల భూములకు నీళ్ల సాగు విస్తీర్ణానికి సరిపడా అందడం లేదు. కెనాల్ చివరి భాగమైన 45 వ డిస్ట్రిబ్యూటర్ వరకు పూర్తిస్థాయిలో సాగునీరు అందకపోతుండడంతో ప్రస్తుతం సీజన్లో చివరి ఆయకట్టు గ్రామాల వరకు వరి నాట్లు వేసే పరిస్థితి లేదు.. ఇది ఇలా ఉండగా 40 కిలోమీటర్ల పైగా నీరు పారే మూసి ఎడమ కాలువ సాగునీటిని పరిశీలించేందుకు ప్రస్తుతం ముగ్గురు లష్కర్లతో ఇరిగేషన్ అధికారులు విధులు కేటాయించి చేతులు దుంపుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. రైతులు చెబుతున్న దాని ప్రకారం కనీసం 8 నుండి 12 మంది వరకు లస్కర్ సిబ్బందిని ఇరిగేషన్ శాఖ అధికారులు కేటాయిస్తే సాగునీటి కాలువలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ విధులు నిర్వహిస్తే చివరి ఆయకట్టు ప్రాంతాల వరకు సాగు కొనసాగుతుందని ఆ ప్రాంతం అన్నదాతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.. అందుకు అనుగుణంగా ఇరిగేషన్ శాఖ అధికారులు సిబ్బందిని కేటాయించాలని రైతు సంఘం నాయకులు సైతం చెబుతూ వస్తున్నారు.. ఇప్పటికే గత నెల జిల్లాలో ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా మొత్తం 77 మంది లస్కర్లు ను నూతనంగా విధుల్లోకి తీసుకుంది.... ఇందులో కనీసం పదిమంది సిబ్బందిని మూసి ఎడమ కెనాల్ సాగు నీటి పర్యవేక్షణ కు ఉ పయోగించుకుంటే సాగు నీరు వృధా కాకుండా ఉండే అవకాశం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు.. ప్రస్తుతం నియమించిన 77 మంది లస్కర్లో కొంత మందిని డిప్యూటేషన్ పై నియమించి నీటి సరఫరా పరిస్థితిని మె-రుగుపరచాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే గత నెల 16వ తేదీన మూసి ఎడమ కాలువ నుండి సాగు నీటిని వదిలిన ఇరిగేషన్ శాఖ అధికారులు 6 తేదీ సాయంత్రం వరకు నీటిని విడుదల చేస్తామని అధికారులు చెబుతుంటే.. స్థానిక రైతులు మాత్రం మరో మూడు నాలుగు రోజులు ఎడమ కెనాల్ బంద్ చేయకుండా చివరి ఆయకట్టు భూముల వరకు సాగునీరు సక్రమంగా అందించేందుకు . అధికారులు చొరవ చూపాలని రైతులు వేడుకుంటున్నారు.. ప్రస్తుతం మూసిలో నీళ్లు నిండుగా ఉ న్నాయి. కానీ ఆయకట్టు ప్రాంత మా భూములకు సరిపడ సాగుకు నీరు రావడం లేదు అని కొంతమంది రైతుల నుండి ఆవేదన వ్యక్తం అవుతుంది. ఇటువంటి పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతన్నలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఇరిగేషన్ శాఖ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు యుద్ధ ప్రాతిపదికగా చేపట్టాలి.. లేకుంటే స్థానిక రైతాంగం సాగునీటి కోసం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగే అవకాశం లేకపోలేదని రైతు సంఘ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## భూభారతి ఉద్యోగులను కొనసాగించాలి

పెన్ పహాడ్ ఆగస్టు 04(మనం న్యూస్) : భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలని ఎఫ్ టి ఎస్ సంఘం జిల్లా అధ్యక్షులు అవినాష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ ఐఏఎస్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న భూభారతి ఎఫ్ టి ఎస్ ఉద్యోగులను వెంటనే రెన్యువల్ చేసి కొనసాగించాలని, పెండింగ్ లో ఉ న్న 15 నెలల వేతనాలు విడుదల చేయాలని తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగరాజు, కోశాధికారి గురు ప్రసాద్, నాయకులు సంజీవరెడ్డి, శ్రీలత, ప్రగతి పాల్గొన్నారు.



## ఈసం అనూజ్ కుమార్‌కు మంత్రి కోమటిరెడ్డి ఆర్థిక సాయం

నల్లగొండ –ఆగస్టు 4 (మనం న్యూస్) : కొత్తపల్లి గ్రామానికి చెందిన ఈసం అనూజ్ కుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే రాష్ట్ర రోడ్లు ఒ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయన చికిత్స నిమిత్తం రూ. 1,00,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సహాయం మంజూరు కావడంలో గుమ్మల మోహన్ రెడ్డి , వంగూరి లక్ష్మయ్య , అలాగే కొత్తపల్లి కాంగ్రెస్ నాయకులు విశేషంగా కృషి చేసి, బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరపున మంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈసం అనూజ్ కుమార్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన లచ్చిమల్ల వెంకన్న

పెన్ పహాడ్ ఆగస్టు 04 (మనం న్యూస్): మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సీనియర్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చినపంగి లచ్చయ్య కుటుంబ సభ్యులను టీ యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చిమల్ల వెంకన్న మంగళవారం పరామర్శించారు లచ్చయ్య సతీమణి రాములమ్మతో పాటు కుమారులు జూనియర్ లైన్‌మన్ చినపంగి తిరుపయ్య, గోపి, సైదులు తదితర కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు అదేవిధంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పందుల లింగయ్య సతీమణి నాగమ్మ కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు పందుల వెంకటేశ్వర్లు, పందుల నాగరాజు తదితరులను కలిసి ఓదార్చారు ఈ సందర్భంగా దివంగత చినపంగి లచ్చయ్య, నాగమ్మ సమాజానికి అందించిన సేవలను లచ్చిమల్ల వెంకన్న కొనియాడారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు ఈ పరామర్శలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

## తల్లి బిడ్డల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

మొదటి పేజీ తరువాయి

సందర్భంగా కేంద్రంలో నమోదైన చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతల వివరాల సంఖ్య ఎంత అని , వారందరూ ప్రతిరోజూ కేంద్రానికి హాజరవుతున్నారా లేదా అనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరును ఏ విధంగా నమోదు చేస్తున్నారని , అటెండెన్స్ నిర్వహణ ను పరిశీలించారు. చిన్నారులకు ప్రతిరోజూ ఏ విధమైన పోషకాహారం ఇస్తున్నారని , చదువు,ఆటల ఏ విధంగా నేర్పిస్తున్నారని అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తల్లిదండ్రులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం చిన్నారులకు రంగులు, బొమ్మలు చూపించి వాటి పేర్లు చెప్పించాలని ప్రోత్సహిస్తూ వారి అభ్యాస స్థాయిని పరిశీలించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందుతున్నదా అని , పాలు, గుడ్లు, పప్పులు తదితర పోషకాహార పదార్థాలు తగినంతగా సరఫరా అవుతున్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు . అక్కడకు వచ్చిన గర్భిణీ స్త్రీలతో కలెక్టర్ మాట్లాడుతూ రక్తహీనత శాతం ఎంత ఉందని అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఏఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని గర్భిణీ స్త్రీ ని కలెక్టర్ తెలుసుకున్నారు. స్కానింగ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని, జిల్లా జనరల్ ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతూ,విధులు నిర్వహిస్తున్న బీఎల్వోలుగా వారు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)కు సంబంధించిన అన్ని ఫారాలను అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి సేకరించాలని సూచించారు. ఇంకా మిగిలి ఉన్న వారి నుండి కూడా ఫారాలు సేకరించి, పూర్తిగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా సరిచూసి సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భూ రీ సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

పురోగతిని పరిశీలించారు. అత్యాధునిక శాటిలైట్ రోవర్ (Satellite Rover) సాంకేతికతతో గ్రామంలోని ప్రతి భూమిని అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో రీ-సర్వే చేస్తున్నామని కలెక్టర్ రైతులతో తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి ప్రత్యేకమైన ల్యాండ్ పార్సెల్ నంబర్ (LPN) కేటాయించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 90 సంవత్సరాల తర్వాత ఇంత భారీ స్థాయిలో భూముల రీ-సర్వే చేపడుతున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. గ్రామంలోని రైతులందరూ ఈ సర్వేను ఒక పండుగలా భావించి ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు తమ భూములకు సంబంధించిన సరైన పత్రాలు, ఆధారాలతో సర్వే బృందానికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రతి రైతు స్వయంగా సర్వే సమయంలో పాల్గొంటే భూ వివాదాలు, సరిహద్దు సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా 86, 87సర్వే నంబర్ల పరిధిలోని రైతుల పట్టా భూములకు సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి, అక్కడికక్కడే పరిష్కరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ల్యాండ్ సర్వే ఏడి దేవరాజ్, చందూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, మండల సర్వేయర్ స్వప్న, ఉప సర్పంచ్ వెంకటేష్ ,సంబంధిత అధికారులు, గ్రామ రైతులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పుట్టినరోజు వేడుకలు



నేరేడుచర్ల ఆగస్టు 4 మనం న్యూస్ : హుజూర్నగర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు భారతీయ జనతా పార్టీ ఎన్నారై సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శానంపూడి సైదిరెడ్డి పుట్టినరోజు ను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోనేరేడుచర్ల పట్టణ కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నేరేడుచర్ల పట్టణ ప్రధాన సెంటర్లో కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. హుజూర్నగర్ నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నో అభివృద్ధి పనులు చేశారని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని రాబోయే కాలంలో హుజూర్నగర్ నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని హుజూర్నగర్ గడ్డమీద కాషాయం జెండా ఎగరేస్తామని బిజెపి పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ప్రజాసేవలో ముందుకు వెళ్తారు అన్నారు .ఈ కార్యక్రమం లో నేరేడుచర్ల,పాలకవీడు పట్టణ,మండల కమిటి నాయకులు కొనతం నాగిరెడ్డి, నరి నాయక్, తాళ్ల నరేందర్ రెడ్డి విజయ్, ఉరి మల్ల రామ్మూర్తి జూలూరి అశోక్ వేమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, నందిపాటి హిందూజ దేవి రెడ్డి నాగిరెడ్డి బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వారాంతపు అంగడిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**అంగడి ఏర్పాటు వలన రైతులకి ఎంతో మేలు**

**రైతులు పండించిన పంటను నేరుగా రైతులే అంగడిలో అమ్ముకోవచ్చు**

**ఏఎంసి చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్**

**మంత్రి ఉత్తమ్ దంపతుల సహకారంతో గ్రామాభివృద్ధి కృషి చేస్తా : సర్పంచ్ శ్రీనివాస్**

కోదాడ//నడిగూడెం,ఆగష్టు 04(మనం న్యూస్): మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వారాంతపు అంగడిను మండల వ్యాప్తంగా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో గ్రామ సర్పంచి దున్న శ్రీనివాస్, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మండలంలోని పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు వారాంతపు సంత ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ అంగడి వలన రైతులకు ఎంతో మేలని రైతులు పండించిన పంటని డైరెక్టుగా రైతులే అమ్ముకోవచ్చని అన్నారు. మండల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను, మండలానికి ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. సర్పంచి దున్నా శ్రీనివాసు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన తాజా కూరగాయలను సరసమైన ధరలకు అందించాలని వ్యాపారస్తులను కోరారు. గ్రామ ప్రజల ఆకాంక్షల మేరకే గ్రామంలో అంగడి ఏర్పాటు చేశామని ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆశీస్సులతో, గ్రామ ప్రజలందరికీ సహకారంతో పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి ఎలుగురి నాగరాజు, వార్డు సభ్యులు లింగయ్య, మనిషా, విజయ నాగరాజ్, రామకృష్ణ, సరస్వతి రాము, సతీష్ కుమార్, శైలజ సతీష్, మహేందర్, ప్రసాద్, మాదవి, గోపినాద్, మాజీ సర్పంచులు, నాగలక్ష్మి, మల్లేష్ యాదవ్, సత్యనారాయణ, సుధాకర్, మాజీ ఎంపిటిసి పందిరి వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు..



# ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజారాం



తుంగతుర్తి, ఆగస్టు 4,(మనం న్యూస్) : ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుగులోతు రాజారాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా మూడో మహాసభ లో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాజారాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజారాం ఎన్నిక పట్ల తుంగతుర్తి నియోజకవర్గ ఏఐటీయూసీ నాయకులు శ్యాంసుందర్, కోట రామస్వామి, పాల్వాయి పున్నయ్య, గూడ నరసయ్య, నజీర్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో కార్మికుల హక్కుల సాధన కోసం ఆయన సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.



# యూరియా బుకింగ్ యాప్‌ను తక్షణమే రద్దు చేయాలి

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 4, మనం న్యూస్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ ఈ యాప్ ను తక్షణమే రద్దు చేసి, రైతులకు ఎలాంటి కోతలు లేకుండా యూరియా మరియు డిఏపి ఎరువులను అందించాలని సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ మండల పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వ్యవసాయ అధికారి పూజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుబ్బాక భాస్కర్ మాట్లాడుతూ యూరియా బుకింగ్ యాప్ వల్ల గ్రామీణ ప్రాంతంలోని చదువురాని రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన నెట్వర్క్ లేక, సాంకేతిక పరిజ్ఞానం లోపించి నిత్యం మీసేవ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగవలసి వస్తుంది అన్నారు. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని మీసేవ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అధికారులకు వసూలు చేస్తున్నారని అలాంటి వారిపై అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం సాధారణ వర్షపాతం కంటే తక్కువగా నమోదు అయినందువలన ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడానికి నివేదికలు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు తోకల రామిరెడ్డి, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, సుర్వి నరసింహా, వీరమల్ల యాదయ్య, పందుల యాదగిరి, మారయ్య, పల్లె రాములు, రైతులు పాల్గొన్నారు.



# తల్లి పాలు పిల్లల ఆరోగ్యానికి ఎంతో మేలు

జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 04(మనం న్యూస్) : తల్లి పాలు పిల్లలు ఆరోగ్యంగా పెరగడానికి దోహదం చేస్తాయని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. మంగళవారం మండలంలోని రామన్నగూడెం అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి తల్లి పిల్లలకు ముర్రు పాలు పట్టించాలని సూచించారు. ముర్రు పాలు పట్టించడం ద్వారా 300 రకాల జబ్బులు రాకుండా పిల్లలను కాపాడవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం నీరజ, సీహెచ్ఓ బిచ్చునాయక్, అంగన్వాడీ టీచర్ పుష్పలత, ఏఎన్ఎంలు జ్యోతి, గిరిజ, వార్డు సభ్యులు ముఢావత్ తనేష్, స్రవంతి, ఆశా కార్యకర్త శైలజ, యామిని, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులు కష్టపడి లక్ష్యాలు సాధించాలి



కోదాడ, ఆగష్టు 04(మనం న్యూస్) : ఇంటర్మీడియట్ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో తాము అనుకున్న లక్ష్యలను సాధించాలని ఎన్ఆర్ఎస్ కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. మంగళవారం కాలేజ్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్ పార్టీలో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ దశ కీలకమని ఇక్కడినుండే విద్యార్థి భవిష్యత్తు లక్ష్యాల సాధన ప్రారంభమవుతుందన్నారు. ఇలాంటి ఇంటర్మీడియట్ విద్యలో విద్యార్థులు రాణించేందుకు తమ కాలేజ్ లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ విద్యార్థులు భయం వీడి సీనియర్ విద్యార్థులతో కలిసిపోవడానికి ఫ్రెషర్ పార్టీ లు ఉపయోగపడతాయని అన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్స్ కు మార్గదర్శకులుగా ఉండి వారికి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. అనంతరం సీనియర్, జూనియర్ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ (జీ వీ), వైస్ ప్రిన్సిపల్ పీఎన్ఆర్, పలువురు లెక్చరర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు పథకాలపై గొర్రెల కాపరులు, పాడి రైతులకు అవగాహన సదస్సు



మాడ్గులపల్లి, ఆగస్టు 4: (మనం న్యూస్) : నల్గొండ జిల్లా సహకార కోఆపరేటివ్ బ్యాంకు, నాబార్డ్ జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మాడ్గులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాడ్గులపల్లి, కుక్కడం ప్రాథమిక గొర్రెల సహకార సంఘాల సభ్యులు, గొర్రెల కాపరులు, పాల ఉత్పత్తి రైతుల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా సహకార బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి శంకర్‌రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.వి. రమేష్, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ (డీడీఎం) వినయ్ కుమార్, సహకార బ్యాంకు ప్రతినిధి కృష్ణలత, కుక్కడం ప్రాథమిక గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు ఉరిబిండి శ్రీనివాస్ యాదవ్, మాడ్గులపల్లి ప్రాథమిక గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు సైదులు యాదవ్, మాడ్గులపల్లి సర్పంచ్ ఆరూరి నరేష్, మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. సదస్సులో అధికారులు సహకార బ్యాంకుల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్న వివిధ రుణ పథకాలు, పాడి పరిశ్రమ అభివృద్ధికి లభించే రుణాలు, గొర్రెలు, మేకల కొనుగోలు కోసం అందించే ఆర్థిక సహాయం, వాటి నిర్వహణకు అవసరమైన సదుపాయాలపై వివరించారు. అలాగే సహకార సంఘాల ద్వారా సభ్యులకు కలిగే ప్రయోజనాలు, పంటలు మరియు పశువులకు సంబంధించిన బీమా పథకాలు, కిసాన్ క్రెడిట్ కార్డు సౌకర్యాలు, రుణాల సద్వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు. వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం వంటి అనుబంధ వృత్తులను ఆధునిక పద్ధతుల్లో చేపట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని అధికారులు సూచించారు. పశుగ్రాసం ప్రాధాన్యత, పశువుల ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ అవగాహన సదస్సుకు మాడ్గులపల్లి, కుక్కడం ప్రాంతాలకు చెందిన గొర్రెల సహకార సంఘాల సభ్యులు, గొర్రెల కాపరులు, పాల ఉత్పత్తి రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# రైతన్న కన్నీటి బాధకు కరుణించిన వరుడు



కోదాడ, ఆగస్టు 04(మనం న్యూస్): మండలంలో సోమవారం రాత్రి పలు గ్రామాలలో భారీ వర్షం కురిసింది వర్షం కారణంగా రామలక్ష్మపురం, బిక్యాతండ గ్రామాల మధ్యన వాగు పొంగిపొర్లుతున్నది గత మూడు నెలలుగా రైతన్నలు వర్షాల కోసం ఎదురుచూస్తూ కృష్ణా బేసిక్ లో వర్షాలు లేక ఉన్న కొద్దిపాటి వనరులతో బోర్లు బావుల కింద వరి సాగుచేస్తూ పడుతున్న ఇబ్బందులకు వర్షుడు తలవంచక తప్పలేదు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నెం పాపిరెడ్డి మాట్లాడుతూ రాత్రి కురిసినటువంటి భారీ వర్షానికి రైతులు ఆనందముతో వరి నాట్లు వేస్తూ దుక్కులు దున్నే పనులు ఊపందుకున్నాయన్నారు. రైతులు ఆనంద వ్యక్తం చేస్తూ కరెంటుతో ఇబ్బందులు పడుతూ రాత్రి కురిసిన వర్షం కొంతమేర ఉపశమనం కలిగించింది అట్లాగే కృష్ణా బేసిక్ లోని ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల నిండుకుండలా ఉండటం శ్రీశైలానికి భారీగా వరద వస్తుందంటూ నాగార్జునసాగర్ ఎడమ కాలవ రైతులు నీటిపై ఆశలు చిగురుస్తున్నాయన్నారు. నారుమడులు సిద్ధం చేసుకున్న రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఈ ఖరీఫ్ ను గట్టెక్కించేందుకు ప్రణాళికలు తయారు చేయవలసిందిగా ఈ సందర్భంగా కోరడం జరిగినది.

# క్షతగాత్రులకు మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పరామర్శ

కోదాడ, ఆగస్టు 04(మనం న్యూస్): మంగళవారం ఉదయం నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన పలువురు నాటు కూలీలు కూలి పనుల నిమిత్తం ఆటోలో ప్రయాణిస్తుండగా, మార్గమధ్యలో రత్నవరం గ్రామం సమీపంలో ఆటో ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పదకుండు మంది కూలీలు గాయపడగా, వారిని వెంటనే కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకోవడంతో పాటు, బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను కోరారు. అలాగే, ప్రమాదంలో గాయపడిన కూలీలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.





# అమ్మ పాలు అమృతంతో సమానం

## ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికం

### ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

నేరేడుచర్ల ఆగస్టు 4 మనం న్యూస్ : అమ్మ పాలు అమృతంతో సమానమని తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని ముర్రుపాల లోనే వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని అది బిడ్డకు శ్రీరామరక్ష అని అంగన్వాడి సూపర్వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. నేరేడుచర్ల మండలం ది ర్మించేర్ల గ్రామంలో అంగనవాడి 1, 2 కేంద్రాలలో మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. సూపర్వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట లోపు వచ్చే ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉండటం వల్ల బిడ్డ ను అనేక వ్యాధుల నుండి. రక్షిస్తాయి. కాన్పు జరిగిన గంటలోపే తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఇతర పానీయాలు ఏవి పట్టవద్దు అని తెలిపారు. ఆరు నెలలు నిండినటువంటి పిల్లలకి సి బి ఈ ఈవెంట్లో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 7-3 సంవత్సరాల పిల్లలకు బాలామృతము ఎనిమిది గుడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, తల్లులు అంగన్వాడి టీచర్లు ఆమని, వెంకటరమణ ఆయాలు పాల్గొన్నారు .

# వాహనదారుల భద్రతే మొదటి ప్రాధాన్యత: ట్రాఫిక్ ఎస్ఐ



సూర్యాపేట టౌన్, ఆగస్టు 04, మనం న్యూస్: రహదారులపై ప్రయాణం చేసే వాహనదారుల భద్రతే మా మొదటి ప్రాధాన్యత అని ట్రాఫిక్ ఎస్సై యాదవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని జాతీయ రహదారి నెంబర్ 65 పై ఏర్పడిన గుంతలను పూడ్చివేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం, రహదారి విస్తరణ పనులు, వాహనాల రద్దీ కారణంగా రహదారిపై ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయని, దీంతో ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనాల చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. వాహనాలు అకస్మాత్తుగా ఆగడం వలన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించి ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో గుంతలను మట్టి, కంకరతో నింపి తాత్కాలికంగా మూసివేశామని తెలిపారు.



# తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్

చిలుకూరు,ఆగస్టు 04(మనం న్యూస్): మండల కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నాలుగో సెంటర్ నందు అంగన్వాడీ టీచర్ కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. పిల్లలు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. తల్లుల సమతుల్య పోషకాహారం తీసుకుంటేనే శిశువులకు తగిన పోషకాలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు పుల్లమ్మ, అంగన్వాడి సూపర్వైజర్ సునీత, చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్, ఏఎన్ఎం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలతో సంక్షోభంలో అన్నదాతలు

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, ఆగష్టు 04(మనం న్యూస్): నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈరోజు కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులతో కలిసి కోదాడ రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో)కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు అండగా ఉంటామని, వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. పంటల సాగు ప్రారంభమయ్యే సమయంలో రైతులకు అత్యంత అవసరమైన క్రాప్ లోన్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రతి ఏడాది రైతులు పంట రుణాలను సులభంగా రెన్యూవల్ చేసుకునేవారని, ప్రస్తుతం మాత్రం బ్యాంకులు పాత రుణం మొత్తం అసలు, వడ్డీతో సహా పూర్తిగా చెల్లిస్తేనే కొత్త రుణం ఇస్తామని చెప్పి రైతులను తీవ్రంగా వేధిస్తున్నాయని అన్నారు. ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలు, సాగు ఖర్చుల పెరుగుదల, గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో లక్షల రూపాయల రుణాన్ని ఒకేసారి చెల్లించమని ఒత్తిడి చేయడం రైతులపై అన్యాయం అని పేర్కొన్నారు. బ్యాంకులపై ప్రభుత్వం ఎలాంటి నియంత్రణ సాధించలేకపోవడం వల్ల రైతులు మళ్లీ గ్రామాల్లోని ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీకి అప్పులు తీసుకునే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. అలాగే వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరా నిరంతరంగా లేకపోవడం, పగటిపూట కోతలు విధించి అర్ధరాత్రి వేళల్లో మాత్రమే విద్యుత్ ఇవ్వడం వల్ల రైతులు రాత్రంతా పొలాల వద్ద ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తీవ్ర లో–వోల్టేజ్ కారణంగా మోటార్లు, స్టార్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుండడంతో రైతులపై వేల రూపాయల అదనపు భారం పడుతోందని తెలిపారు. సాగునీరు సకాలంలో అందక ఎకరాల కొద్దీ పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం మాత్రం ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. అదేవిధంగా మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల రవాణాకు ఇచ్చే 'ఫ్రైట్ ఆన్ లారీ (ఎఫ్ఓఎల్ )' రాయితీని ప్రభుత్వం రద్దు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఈ నిర్ణయం వల్ల పీఏసీఎస్ సొసైటీలు, డీలర్లు అదనపు రవాణా ఖర్చులు భరించాల్సి వస్తుందని, చివరకు ఆ భారం రైతులపైనే పడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎరువుల కొరత ఏర్పడి బ్లాక్ మార్కెట్ పెరిగే ప్రమాదం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశామని తెలిపారు.

# శ్రీరామ్ సాగర్ రెండో దశ నీటిని విడుదల చేయాలి : సీపీఎం



తిరుమలగిరి.ఆగస్టు 05 (మనం న్యూస్) తెలంగాణలో ఎల్నినో ప్రభావం చేత వర్షాభావ పరిస్థితులు ఏర్పడి రైతాంగం అయోమయంలో పడ్డారని సిపిఎం పార్టీ నాయకులు బూర్గుల ప్రభాకర్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండలంలోని బండ్ల పెల్లి గ్రామం వద్ద శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువ నీళ్లు వస్తాయని రైతులు వరి పొలాలు దున్ని నారు పోసి నాటు వేసే సమయం వరకు వేచి చూసిన రైతులకు నిరాశే మిగిలిందని ఆయన వాపోయారు. జూన్ జూలైలో వర్షాలు కురువక ,కాలువ నీరు రాక , నీటిని ప్రభుత్వం విడుదల చేయని కారణంగా రైతులు ఆందోళనలో పడిపోయి వ్యవసాయము చేయలేని దుస్థితిలో రైతులు తీవ్రమైన మనోక్షోభకు గురైతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం , ప్రభుత్వ అధికారులు, నీటిపారుదల శాఖ మంత్రి తక్షణమే స్పందించి శ్రీరామ్ సాగర్ రెండో దశ నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు మల్లయ్య, బర్ల రామకృష్ణ, షేక్ అస్లాం పాషా, ముండ్ల నరేష్ , శంకర్. తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో ఎస్పి అక్షాంశ్ యాదవ్ ఆకస్మిక తనిఖీ

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 4, మనం న్యూస్: భువనగిరి జిల్లా పోలీస్ సూపర్డెంట్ అక్షాంశ్ యాదవ్ ఐపిఎస్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని జనరల్ డైరీ ఎంట్రీ లతో పాటు వివిధ రికార్డులను సమగ్రంగా పరిశీలించి నమోదు ప్రక్రియ తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని పరిసర ప్రాంతాలు, భద్రత ఏర్పాట్లు మరియు పరిశుభ్రతను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ తనిఖీలు స్థానిక ఎస్ హెచ్ ఓ సీత పాండు స్టేషన్ పనితీరుపై, శాంతి భద్రతల పరిస్థితులపై వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసింగ్ లో క్రమశిక్షణ, అప్రమత్తత అత్యంత కీలకమని స్పష్టం చేశారు. బాధితులు, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రజా భద్రత శాంతిభద్రతల పరిరక్షణ దేంగా సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.






# పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలి

చిలుకూరు,ఆగస్టు 04(మనం న్యూస్) : మండలంలోని పోలేనిగూడెం గ్రామంలో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంగళవారం సర్పంచ్ బాదె లింగయ్య సందర్శించారు. ఈ సంధర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అందించే సదుపాయాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అంజయ్య, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.



# రాజ్యాంగం పుస్తకాల బహుకరించిన సుమన్

చిలుకూరు, ఆగస్టు 04(మనం న్యూస్): చిలుకూరు మండలంలోని నాలుగు జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో రాజ్యాంగ పుస్తకాలను బేతవోలు జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు గురవయ్య, చిలుకూరు జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాజారావు, కొండాపురం జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జె. రామారావు, పాలే అన్నారం జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పి.వీరస్వామిలకు సామాజిక కార్యకర్త, బహుజన నాయకులు రాయిరాల సుమన్, చెవుల భరత్, చెవుల వికాస్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి స్కూల్ లో రాజ్యాంగ పుస్తకాలు ఉండటమే తన లక్ష్యం అని, ప్రతి రోజు స్కూల్ లో ఒక ఆర్టికల్ గురించి విద్యార్థులు తెలుసుకోవాలి అని, రాజ్యాంగ పిఠికను పాటించేలా చేయాలి అని, ఇప్పటి వరకు మునగాల, నడిగూడెం మండలాల లోని అన్ని జెడ్పీహెచ్ఎస్ స్కూల్ లకు రాజ్యాంగం పుస్తకాలు అందించిన్నట్టు, ప్రస్తుతం చిలుకూరు మండలంలోని బేతవోలు,కొండాపురం, చిలుకూరు, పాలెఅన్నారం పాఠశాలలకు అందించినట్టు త్వరలో మండలంలోని మిగతా పాఠశాలలకు కూడా అందిస్తామని రాయిరాల సుమన్ అన్నారు. పాఠశాలలకు రాజ్యాంగ పుస్తకాలు అందించటం మంచి ఆలోచన అని, తప్పకుండ పాఠశాలలో రాజ్యాంగంలోని ఆర్టికల్ను విద్యార్థులకు వివరిస్తాం అని, విద్యార్థులకు రాజ్యాంగం యొక్క గొప్పతనం, ప్రాముఖ్యత ను తెలిజేస్తున్నాం అని ప్రధానోపాధ్యాయులు గురవయ్య గారు అన్నారు.



# ఘనంగా దాసరి నిఖిల్ కుమార్ జన్మదినం వేడుకలు

జాజిరెడ్డిగూడెం, ఆగస్ట్ 04(మనం న్యూస్) : జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య కుమారుడు, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు నిఖిల్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిఖిల్ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిఖిలును శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారు బాను కిరణ్ సూర్య కిరణ్ ఇటీకాల చిరంజీవి, నర్సింగ. వెంకటేశ్వర్లు, దాసరి వినీత్ కుమార్ వల్లపు నరేష్, బాను, ఆకారపు. యాదగిరి లగిశెట్టి. కృష్ణ బాబు మాదగాని. శ్రీనువాసు, కొమ్ము. విజయ్ కోటమర్తి శ్రీకాంత్ , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం వల్ల నవజాత మరణాలు తగ్గించవచ్చు

### సర్పంచి మందుల నాగయ్య



కోదాడ, ఆగష్టు 04(మనం న్యూస్): పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం వల్ల నవజాత మరణాలను తగ్గించవచ్చని సర్పంచి మందుల నాగయ్య అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి మందుల నాగయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు "ప్రపంచ తల్లిపాలు వారం" ను ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. మన గ్రామంలో అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. తల్లిపాలు నవజాత శిశువుకు అత్యంత సంపూర్ణమైన మొదటి ఆహారం. దీనిని "ద్రవ స్వర్ణం" అని కూడా పిలుస్తారు. తల్లిపాలు శిశువుకు మొదటి టీకాగా పనిచేస్తాయి పుట్టుకతోనే రోగనిరోధ రోగనిరోధక శక్తిని అందించి అనేక వ్యాధుల నుండి కాపాడతాయని అన్నారు. గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జైసింహారెడ్డి, వార్డ్ సభ్యులు ఖాజా, రమాదేవి, అంగనవాడీ టీచర్లు షేక్ నసీమా, పి జానం, నాగమణి, హేమలత, గ్రామంలోని తల్లులు పాల్గొన్నారు.

## డీఆర్‌యూ గోల్డ్ ఫైనాన్స్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్



సూర్యాపేట టౌన్, ఆగస్టు 03, మనం న్యూస్: పట్టణంలోని కుడకుడ రోడ్డులో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీఆర్‌యూ గోల్డ్ ఫైనాన్స్ శాఖను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత, సంస్థ సెల్స్ హెడ్ శివ కుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలకు సులభమైన, వేగవంతమైన ఆర్థిక సేవలను అందించడంలో గోల్డ్ ఫైనాన్స్ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. నూతన శాఖ ద్వారా పట్టణ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మేనేజర్ శ్రీనాథ్, బ్రాంచ్ మేనేజర్ మహేష్, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం డ్రగ్స్ గంజాయి నిర్మూలనపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట బ్రహ్మకుమారిస్ సంస్థ నుండి హిమబిందు, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ లు యాదవేందర్, కనకరత్నం, షీ టీం ఎస్ఐ నీలిమ, విద్యార్థులు, బ్రహ్మకుమారిష్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు వినోదంతో పాటు కుటుంబ సమేతంగా ఆహ్లాదాన్ని అందించే మరో కేంద్రం



సూర్యాపేట టౌన్, ఆగస్టు 04, మనం న్యూస్: పట్టణంలోని 36వ వార్డు అయ్యప్పస్వామి ఆలయం వెనుక భాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెట్రో ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఆధ్వర్యంలో జలకన్య-ఇటాలియన్ అమ్యూజ్‌మెంట్ కేంద్రాన్ని మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నాణ్యమైన వినోద సౌకర్యాలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. కుటుంబ సభ్యులు, చిన్నారులు సురక్షితమైన వాతావరణంలో ఆనందంగా గడిపేలా ఈ అమ్యూజ్‌మెంట్ కేంద్రం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇటువంటి వినోద కేంద్రాల ఏర్పాటుతో పట్టణ అభివృద్ధికి, స్థానికంగా ఉపాధి అవకాశాల పెరుగుదలకు కూడా దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు. అనంతరం అమ్యూజ్‌మెంట్ కేంద్రంలోని వివిధ విభాగాలను సందర్శించి, 50 రోజుల పాటు నిర్వహించే ఎగ్జిబిషన్ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. కౌన్సిలర్లు పిల్లల భవానీరమేష్ నాయుడు, మన్సూర్ బీ ఫారూఖ్, జ్యోతి కరుణాకర్, పాలగాని మాధవికృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, నాయకులు అబ్దుల్ రహీం, నిఖిల్, నిర్వాహకులు అంకిత్ గుప్త, ఫిరోజ్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

### మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేశ్‌గౌడ్

చౌటుప్పల్, ఆగస్టు 4(మనం న్యూస్) : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేశ్‌గౌడ్ అన్నారు. మున్సిపాలిటీలోని 7,8,12,17,20 వార్డుల్లో కౌన్సిలర్లతో కలిసి డ్రయినేజీ, పైప్‌లైన్, పెద్ద మోరి తదితర అభివృద్ధి నిర్మాణ పనులకు వైస్‌ఛైర్మన్ గోశిక వినయ్‌కుమార్‌తో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాసర్ల మంజులశ్రీనివాస్‌రెడ్డి, బద్రి గాలయ్య, పాక చిరంజీవి, చింతల ఉమామహేశ్వరిసాయిలు, ఎమ్‌డి.హన్నాబాయి, మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు పస్తం గంగరాములు, ఎమ్‌డి. బాబాషరీఫ్, షేక్ నబీబీజానీబాబు, షాదీఖానా ఛైర్మన్ కరీమ్, నాయకులు చిక్క నర్సింహా, బత్తుల దాసుగౌడ్, కొయ్యడ సైదులుగౌడ్, పాశం సంజయ్‌బాబు, పెద్దగోని రమేశ్‌గౌడ్, ప్రజలు పాల్గొన్నారు.





## ప్రజావాణి అర్జీ పై భూమిని పరిశీలించిన తాసీల్దార్

తిరుమలగిరి ఆగస్టు 05 (మనం న్యూస్) : జిల్లా కలెక్టర్, ఆదేశా ల మేరకు తిరుమలగిరి మండలం దాటిపాముల గ్రామానికి చెందిన రైతు నాయిని హనుమంతు పొలాన్ని తహసిల్దార్ బి.వినోద్ సిబ్బందితో వచ్చి మంగళవారం పరిశీలించారు. రైతు నాయని హనుమంతు ప్రజావాణిలో తాటిపాముల రెవెన్యూ సి వారిలోని 346 సర్వే నెంబరు లోని తమ భూమికి బాటలేకుండా చేశారని అర్జీ పెట్టుకున్నారు. వ్యవసాయ భూమి వరకు బాట గురించి చేసుకున్న దరఖాస్తుపై విచారణ చేశారు.



## అమ్మ పాలు అమృతంతో సమానం

### ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికం

### ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు.

కోదాడ, ఆగస్టు 04 (మనం న్యూస్) : అమ్మ పాలు అమృతంతో సమానమని తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని ముర్రుపాల లోనే వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని అది బిడ్డకు శ్రీరామరక్ష అని సర్పంచి రావుల భవాని వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో అంగనవాడి 1, 2 కేంద్రాలలో మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి రావుల భవాని వెంకటేశ్వర్లు, అంగన్వాడి సూపర్వైజర్ వీణ లు పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. బిడ్డ పుట్టిన గంట లోపు వచ్చే మురుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉండటం వల్ల బిడ్డ ను అనేక వ్యాధుల నుండి. రక్షిస్తాయని అన్నారు. కాన్పు జరిగిన గంటలోపే తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఇతర పానీయాలు ఏవి పట్టవద్దు అని తెలిపారు. ఆరు నెలలు నిండినటువంటి పిల్లలకి సిబిఈ ఈవెంట్లో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 7-3 సంవత్సరాల పిల్లలకు బాలామృతము ఎనిమిది గుడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, తల్లులు అంగన్వాడి టీచర్లు బుజ్జమ్మ, లలిత, ఆయా కమలమ్మ పాల్గొన్నారు .



## పెసర పంటను పరిశీలించిన ఏవో

తిరుమలగిరి ఆగస్టు 05 (మనం న్యూస్) : తిరుమలగిరి మండలం.తొండ గ్రామములో పెసర పంటను మండల వ్యవసాయ అధికారి సిహెచ్ . నాగేశ్వర రావు మంగళవారం పరిశీలించారు. పెసర పంట చీడపీడల బారిన పడకుండా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులందరు ఏ ల్ నినో ప్రభావము వల్ల వరి పంటకు బదులు వర్షా ధార పంటలు అయిన జొన్న, పెసర, మినుములు, బొబ్బర్లు ,కంది, కొర్రలు, రాగులు వేసుకోవాలని సూచించారు.వరి మడులలో ఆరుతాడి పంటలు వేసుకోవాలని రైతులకు చెప్పారు. గత వానాకాలం సీజన్ కంటే ఈ వానాకాలం లో కంది, పెసర పంటలు అదికముగా వేశారని, ఆగస్ట్ 15 వరకు కంది బొబ్బర్లు ,కొర్రా ,రాగులు, జొన్న వేసుకోవచ్చని సూచించారు. రైతులందరు కచ్చితం గా ఏవో

# దండుమల్కాపురం గ్రామంలో గ్రామసభ రసాభాస

### గ్రామసభను బహిష్కరించిన గ్రామస్తులు



చౌటుప్పల్, ఆగస్టు 4(మనం న్యూస్) : చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో రసాభస వాతావరణం నెలకొని గ్రామస్తులు గ్రామసభను బహిష్కరించారు. గ్రామసభలో పలువురు గ్రామస్తులు మాట్లాడారు. ప్రస్తుత గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏర్పడక ముందు ప్రత్యేక అధికారి పాలనలో గ్రామ పంచాయతీ నిధులు సుమారు కోటి 20 లక్షల వరకు అవకతవకలు అయ్యాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. అందులో కొంత అమౌంట్ రికవరీ చేసినప్పటికీ సుమారు 54 లక్షల రూపాయలపై గత నాలుగు నెలలుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవిని వివరణ కోరగా సమాధానం ఇవ్వడం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. తమకు గ్రామసభలో వివరణ ఇవ్వాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని గ్రామస్తులు పట్టుబట్టి నిలదీశారు. సెక్రటరీ చెప్పే సమాధానం సరిగా లేకపోవడంతో గ్రామస్తులు గ్రామసభను బహిష్కరించి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవిపై చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నినాదాలు చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్‌గౌడ్ మాట్లాడారు. తాను బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌ను కాబట్టే నిధులు, అభివృద్ధి విషయంలోనైనా తమ గ్రామాన్ని కుంటుపడే విధంగా పంచాయతీ కార్యదర్శి పాటుపడుతుందని తెలిపారు. సర్పంచ్‌ల మూడు నెలల శిక్షణ తర్వాత తాను గ్రామ పంచాయతీకి సంబంధించిన రిజిస్టర్లను ఇవ్వాలని సెక్రటరీని కోరానని పేర్కొన్నారు. అధికార పార్టీ అండదండలతో గ్రామ సెక్రటరీ మాకు సహకరించడం లేదన్నారు. అంతే కాకుండా గ్రామ సర్పంచ్‌నైన తనను ఆర్టీఐ ద్వారా గ్రామానికి సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు తీసుకోవాలని నాకు ఉచిత సలహా ఇచ్చారని తెలిపారు. ఈ సెక్రటరీపై కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. మా పాలకవర్గం ఏర్పడక ముందు జరిగిన 54 లక్షల రూపాయల గ్రామ పంచాయతీ నిధుల అవకతవకలు తెలిసేంత వరకు గ్రామస్తులు తనను కూడా గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి వెళ్లనీయడం లేదని తెలిపారు. వెంటనే సెక్రటరీ రమాదేవి వివరణ ఇవ్వాలని కోరారు. గ్రామసభలో వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






## స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోతే ఉద్యమిస్తాం

### బీఆర్ఎస్‌వీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేశ్

చౌటుప్పల్, ఆగస్టు 4(మనం న్యూస్) : స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని బీఆర్ఎస్‌వీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేశ్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చౌటుప్పల్ పరిధిలోని దివీస్ పరిశ్రమతోపాటు ఇతర పరిశ్రమల్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. కంపెనీల నిర్మాణాల కోసం మా ప్రాంత రైతులు భూములు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమల వల్ల వచ్చే కాలుష్యం వల్ల మా గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు భరిస్తున్నారన్నారు. ఉద్యోగాలు మాత్రం ఆంధ్ర రాష్ట్రం నుండి వచ్చిన వారికే ఇస్తున్నారన్నారు. యువతకు ఉపాధి లేక రోడ్డుపైకి వచ్చే దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం మునుగోడు నియోజకవర్గ ప్రధానకార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి, నాయకులు గుమ్మల ప్రవీణ్, ముటుకులోజు రాఘవ, పిల్లలమర్రి సాయి, గంగదేవి శివ, పానుగోతు తరుణ్‌నాయక్, ఎర్ర శివ, గట్టు హరిసుందర్, ఎమ్‌డి.అత్తు, చామల చింటు, ఇమ్మడి ఈశ్వర్ పాల్గొన్నారు.




## ఐక్యమత్యంతోనే సంపూర్ణ అభివృద్ధి

### మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేశ్‌గౌడ్

చౌటుప్పల్, ఆగస్టు 4(మనం న్యూస్) : ప్రజలు ఐక్యమత్యంగా ఉండడం ద్వారానే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేశ్‌గౌడ్ తెలిపారు. మున్సిపల్ కేంద్రంలోని విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విభేదాలు లేకుండా ప్రజలంతా కలిసిమెలిసి ఉండడంతో కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించవచ్చని పేర్కొన్నారు. చేయి చేయి కలుపుదాం అభివృద్ధి సాధించుకుందాం అనే నినాదంతో ఏర్పడిన విద్యానగర్ కాలనీ ఈ ప్రాంతానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముత్యాల హనుమంతురెడ్డి, కౌన్సిలర్ పాక చిరంజీవి, గౌరవ అధ్యక్షులు మండలోజు సుభాశ్‌చంద్రచారి, ప్రధానకార్యదర్శి వనం రాజు, కోశాధికారి ముటుకులోజు సదానందచారి, ప్రతినిధులు ఢిల్లీ శంకర్‌రెడ్డి, చిరందాసు ధనుంజయ, ముటుకులోజు ప్రభాకరచారి, బొడ్డు సంజీవరెడ్డి, సందగల్ల నాగరాజుగౌడ్, కొంపెల్లి వెంకట్‌రెడ్డి, నల్ల పర్వతాలుయాదవ్, దాసోజు సంపూర్ణచారి, వీసం నర్సింహారెడ్డి, కొయ్యడ వెంకన్న, దండెం సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా ప్రత్యేక సవరణలో బీఎల్‌వోలు ముఖ్యపాత్ర పోషించాలి

### అదనపు కలెక్టర్ హరి సింగ్




ఆత్మకూర్ ఎస్ ఆగస్టు 04 మనం న్యూస్ : ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని 100% పూర్తి చేయడంలో బిఎల్వోలు ముఖ్యపాత్ర పోషించాలని అదనపు కలెక్టర్ హరి సింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో బిఎల్ఓ లకు నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఎలాంటి అవకతవకలు, ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా బిఎల్వోలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ జాబితా సమగ్ర సవరణకు ఎన్నికల సంఘం ఇచ్చిన గడువును సద్వినియోగం చేసుకొని 100% జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. ఓటర్లు బిఎల్ ఓ వాళ్ల దగ్గర తీసుకున్న ఎస్ ఐ ఆర్ ఫారాలను నింపి బిఎల్ఓ లకు అందించాలని లేకుంటే తమ ఓటు హక్కును కోల్పోయే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ నూతన భవనానికి పలుచోట్ల స్థల పరిశీలన చేశారు. ఆర్డీవో వేణుమాధవరావు, మండల తహసిల్దార్ అమీన్ సింగ్, ఆర్ ఐ స్వప్న, సర్వేయర్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 4 (మనం ప్రతినిధి) : వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇంద్రమ్మ ఇండ్ల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులు గ్రామంలో ప్రస్తుతం సాగుతున్న మీవాన్ టెక్నాలజీ మరియు ఏఏసీ లైట్ వెయిట్ ఇటుకల నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులందరూ తమ ఇండ్ల నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తి చేసుకోవాలని అధికారుల బృందం వారిని ప్రోత్సహించింది.అనంతరం, బేస్‌మెంట్ లెవెల్ ( బి ఎల్), బిలో బేస్‌మెంట్ లెవెల్ (బి బి ఎల్) దశల్లో ఉండి, ఇంకా పనులు ప్రారంభం కాని ఇండ్లను అధికారులు ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఆయా ఇండ్ల నిర్మాణాలను వెంటనే వేగవంతం చేయాలని ఆదేశించారు. వీటితో పాటు రూఫ్ లెవెల్ (ఆర్ ఎల్), రూఫ్ కాస్ట్ ( ఆర్ సి), సెంటరింగ్ లెవెల్ ( సి ఎల్) దశల్లో ఉన్న ఇండ్ల ప్రగతిపై ఆరా తీస్తూ, పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి. డి హౌసింగ్ ఏ డి అలివేలు,ఎంపీడీఓ, డిప్యూటీ ఈఈ హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, స్థానిక లబ్ధిదారులు మరియు హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్పీఆర్ స్కూల్, హాస్టల్‌ను తక్షణమే సీజ్ చేయాలి

### ప్రజా విద్యాసంఘాల నాయకుల డిమాండ్

కొండ మల్లేపల్లి మనం న్యూస్ ఆగస్టు 4 : అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మరియు హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ నడుస్తున్న 'ఎస్.పి.ఆర్. హైస్కూల్' యాజమాన్యంపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని పాఠశాల మరియు హాస్టల్ భవనాలను తక్షణమే సీజ్ చేయాలని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (ఆర్.టి.ఐ.ఎస్.ఎస్.) ఫౌండర్ మరియు నేషనల్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్, టి.ఎన్.ఎస్.ఎఫ్. దేవరకొండ ఇన్‌ఛార్జ్ జార్పుల జగన్ నాయక్, వై.ఎస్.ఆర్.ఎస్.యు. జిల్లా అధ్యక్షుడు ఎండి. సిరాజ్, ఎస్.హెచ్.పి.ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. రమేష్ నాయక్, ఎన్.ఎస్.యు.ఐ. నేషనల్ కో–ఆర్డినేటర్ పి. శ్రీకాంత్, ఎస్.ఎన్. జిల్లా ఉపాధ్యక్షుడు బి. వెంకటేష్, బి.ఇ. స్టూడెంట్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. నరేష్, ఎ.ఐ.ఎస్.ఎఫ్. జిల్లా అధ్యక్షుడు వి. ఆంజనేయులు, టి.ఎస్.ఎఫ్. జిల్లా అధ్యక్షుడు రామ్‌దాస్, ఎస్.హెచ్.పి.ఎస్. రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రోజున కొండమల్లేపల్లి మండల విద్యాశాఖాధికారి (ఎం.ఈ.ఓ.) కి ఐక్య విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులతో కలిసి సమగ్ర వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులు (డబ్ల్యూ.పి. నెంబర్ 12250/2026), కమర్షియల్ కోర్టు ఆదేశాలు (సి.ఓ.ఎస్. నెంబర్ 21/2024) మరియు ప్రాంతీయ విద్యా డైరెక్టర్ (ఆర్.జే.డి.ఎస్.ఈ. – హైదరాబాద్) ప్రొసీడింగ్స్ (తేదీలు: 21.07.2026 & 01.08.2026) ప్రకారం 'మెసర్స్ సర్వేపల్లి రాధాకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ' పరిధిలోని పాఠశాలలు 'ఎస్.పి.ఆర్. హైస్కూల్' అనే బ్రాండ్ నేమ్‌ను ఉపయోగించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ యాజమాన్యం చట్టవిరుద్ధంగా తరగతులు మరియు అడ్మిషన్లు నిర్వహిస్తోందని మండిపడ్డారు. జి.ఓ.ఎం.ఎస్. నెంబర్ 1 ప్రకారం ప్రభుత్వం నుండి అధికారిక అనుమతి లభించే వరకు పాత లేదా కొత్త పేర్లతో తరగతులు నడపడం తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. అలాగే కొండమల్లేపల్లి ప్రాంగణంలో విద్యాశాఖ, సంక్షేమ శాఖల అనుమతులు లేకుండా, కనీస ఫైర్ సేఫ్టీ ఎన్.ఓ.సి. (అగ్నిమాపక రక్షణ ప్రమాణాలు) లేకుండా అక్రమంగా రెసిడెన్షియల్ హాస్టల్ నిర్వహిస్తూ విద్యార్థుల భద్రతను తీవ్ర ప్రమాదంలోకి నెడుతున్నారని ఆరోపించారు. పాఠశాల భవనం స్థానిక చెరువు ఎఫ్.టి.ఎల్. (ఫుల్ ట్యాంక్ లెవెల్) / బఫర్ జోన్ సరిహద్దులలో నిర్మించబడిందని, ఇది వాల్టా చట్టం, ఆర్.టి.ఈ. చట్టం మరియు కోర్టు నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. వర్షాకాలంలో నీరు వచ్చి చేరితే వందలాది మంది అమాయక చిన్నారుల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం (ఆర్.టి.ఈ. యాక్ట్, 2009) సెక్షన్ 18 మరియు 19 ప్రకారం గుర్తింపు లేని పాఠశాల నడిపినందుకు రూపాయిలు 1,00,000 వరకు జరిమానా విధించడంతో పాటు రోజువారీ పెనాల్టీలు విధించాలని, తెలంగాణ విద్యా చట్టం 1982 సెక్షన్లు 20, 21, 83 కింద మేనేజ్‌మెంట్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి అక్రమ స్కూల్, హాస్టళ్లను సీజ్ చేయాలని, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి విచారణ జరిపి జిల్లా విద్యాశాఖాధికారి (డి.ఈ.ఓ. నల్గొండ) కి పూర్తి నివేదిక పంపాలని ఎం.ఈ.ఓ. ని కోరారు. కేతావత్ బాబురామ్ నాయక్, జార్పుల జగన్ నాయక్, ఎంలడి. సిరాజ్, కె. రమేష్ నాయక్, పి. శ్రీకాంత్, బి. వెంకటేష్, కె. నరేష్, వి. ఆంజనేయులు, రామ్‌దాస్, రాజు నాయక్ మరియు వివిధ విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ వినతిపత్రం ప్రతిని తగిన చర్యల నిమిత్తం నల్గొండ జిల్లా విద్యాశాఖాధికారి (డి.ఈ.ఓ.) కి కూడా పంపడమైనది.







## సర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

### ఆర్డిఓ వేణు మాధవరావు.. సర్ ప్రక్రియపై సిబ్బందికి సమావేశం

పెన్ పహాడ్ ఆగస్ట్ 04 (మనం న్యూస్):సర్ ప్రక్రియను కేంద్ర ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన ఈ నెల10లోపు పూర్తి చేయాలని ఆర్డిఓ వేణు మాధవరావు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సర్ ప్రక్రియపై సిబ్బందికి సమావేశం నిర్వహించి మాట్లాడారు సర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ఇంటింటి గణనకు సంబంధించిన ముసాయిదా ఒటర్ జాబితా ఈనెల 17న ప్రచురించడం జరుగుతుందని నాటి నుండి వచ్చే నెల 16 తారీకు వరకు క్లైములు, అభ్యంతరాలు దాఖలు చేయవచ్చుని ఈ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు బిఎల్వోలు సూపర్వైజర్లు ఒటర్ జాబితా రివెరిఫికేషన్ చేసి నాణ్యత ఖచ్చితత్వంతో కూడిన లిస్టును రూపొందించాలని కోరారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి,బిఎల్వోస్ సూపర్వైజర్ నవీన్, సీనియర్ అసిస్టెంట్ రాధ, ఆ రైలు అజీజ్ ఉన్నిసా, రంజిత్ రెడ్డి, ఆయా గ్రామాల బూత్ లెవెల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో మొక్కలు పెంచుకోవాలి : ఎంపీడీవో విజయ

త్రిపురారం ఆగస్టు 4(మనం న్యూస్) : ప్రతి ఇంట్లో మొక్కలు పెంచుకోవాలని ఎంపీడీవో కునిరెడ్డి విజయ కుమారి అన్నారు. మంగళవారం త్రిపురారం మండలం బెజ్జికల్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ రోజు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటి, గ్రామంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఐదు మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. గ్రామాన్ని పచ్చదనంతో ఉండేలా చూసుకోవాలని రాబోవు తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉబ్బపల్లి సతీష్ పంచాయతీ కార్యదర్శి రాధిక,పాలకవర్గ సభ్యులు పల్లా గౌతమీ రమేష్ నూనె సైదులు,హెచ్.ఎం. సైదులు,ఎఫ్.ఏ. సైదులు, అంగన్వాడీ టీచర్ దనమ్మ, వీబీకే స్వాతి,ఆశ వర్కర్ విజయ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖపై సమీక్ష

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 4 (మనం ప్రతినిధి) : యాదాద్రి భువనగిరి జిల్లాలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖపై అదనపు కలెక్టర్ భాస్కరరావు సమీక్ష నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యకలాపాలపై అదనపు కలెక్టర్ శ్రీ భాస్కర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణ, విద్యార్థుల సంక్షేమం, పరిశుభ్రత, భద్రత తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు విధులకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో విధులకు



గైర్హాజరు కావాల్సి వచ్చినట్లయితే సంబంధిత ఉన్నతాధికారులకు ముందస్తుగా సమాచారం అందించి, అనుమతి పొందిన తర్వాత మాత్రమే విధులకు గైర్హాజరు కావాలని ఆదేశించారు. వర్షాకాలం కొనసాగుతున్నందున విద్యార్థులకు ఎల్లప్పుడూ తాజాగా వండిన వేడి ఆహారాన్ని మాత్రమే అందించాలని, ఉదయం వండిన ఆహారాన్ని సాయంత్రం వరకు నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు వండి అందించాలని సూచించారు. హాస్టల్ వంటశాలలు, భోజనశాలలు మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి పారిశుధ్య ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వర్షాకాలంలో చెరువులు, కుంటలు, కాలువలు వంటి నీటి వనరుల వద్దకు విద్యార్థులు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ప్రతి హాస్టల్‌కు ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నందున హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తమ విధులను నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహిస్తూ, అవసరమైన రికార్డులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. సమీక్ష సమావేశంలో ఇంచార్జి జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి జి. సురేష్ , సహాయ షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారు లు సుమంత్,బిక్షం , జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి కార్యాలయ సూపరింటెండెంట్ జోతిర్మయి జిల్లాలోని హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

# పంటల వైవిధ్యీకరణను అవలంబించాలి

## కలెక్టర్ అనురాగ్ జయంతి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 4 (మనం ప్రతినిధి) : ఎల్ నినో ప్రభావం మరియు నీటి కొరత నుంచి రైతులను రక్షించేందుకు పంటల వైవిధ్యీకరణను అవలంబించాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపు నిచ్చారు. మంగళవారం జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత అధికారుల తో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఎల్ నినో ప్రతికూల ప్రభావం, వర్షపాతం లోటు, మరియు భూగర్భ జలాల మట్టాలు ఆందోళనకరంగా పడిపోతున్న నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా రైతులు పంటల వైవిధ్యీకరణను అవలంబించి, కరువును తట్టుకునే మరియు తక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి విజ్ఞప్తి చేశారు. వాతావరణ మార్పుల కారణంగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువగా, అస్థిరంగా వర్షపాతం నమోదవుతోందని, దీంతో నేలలో తేమ, భూగర్భ జలాల పునరుద్ధరణ, వ్యవసాయానికి నీటి లభ్యత తగ్గిపోయాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో అధిక నీరు అవసరమయ్యే పంటలను నిరంతరం సాగు చేయడం వల్ల భూగర్భ జల వనరులపై తీవ్రమైన ఒత్తిడి పెరగడంతో పాటు పంటలు విఫలమయ్యే ప్రమాదం కూడా అధికమవుతోందని పేర్కొన్నారు. వ్యవసాయం భవిష్యత్తు ప్రతి నీటి బొట్టును సంరక్షించడంపైనే ఆధారపడి ఉంది. సంప్రదాయ పంటల విధానాలను అనుసరించకుండా, వర్షపాతం, నేల పరిస్థితులు, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకుని రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలి. శాస్త్రీయ పంట ప్రణాళికే ప్రస్తుత అవసరం," అని యాదాద్రి జిల్లా కలెక్టర్ అన్నారు. రైతులు క్రమంగా వాతావరణ మార్పులను తట్టుకునే, కరువు నిరోధక పంటల వైపు మళ్లాలని సూచించారు. అందులో: పప్పుధాన్యాలు: కందులు (రెడ్ గ్రామ్), పెసలు (గ్రీన్ గ్రామ్), మినుములు (బ్లాక్ గ్రామ్), శనగలు (బెంగాల్ గ్రామ్), ఉలవలు (హార్స్ గ్రామ్), అలసందలు (కౌపీ) చిరుధాన్యాలు: జొన్నలు, సజ్జలు, కొర్రలు, సామలు, రాగులు. నూనెగింజల పంటలు: నువ్వులు, ఆముదం, పొద్దుతిరుగుడు, వేరుశెనగ (తగిన తేమ ఉన్న ప్రాంతాల్లో). వర్షాధార వాణిజ్య పంటలు: శాస్త్రీయ నిర్వహణతో అనుకూల ప్రాంతాల్లో పత్తి. ఉద్యాన పంటలు: డ్రిప్ సాగుతో ఆయిల్ పామ్, మునగ, జామ, సీతాఫలం, రేగు, ఉసిరి ఈ పంటలకు గణనీయంగా తక్కువ నీరు అవసరమవుతుందని, తక్కువ తేమ పరిస్థితుల్లో కూడా మెరుగ్గా పెరుగుతాయని, నేల సారాన్ని మెరుగుపరుస్తాయని, సాగు వ్యయాన్ని తగ్గిస్తాయని, తక్కువ వర్షపాతం ఉన్న సంవత్సరాల్లో కూడా స్థిరమైన ఆదాయాన్ని అందిస్తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చిరుధాన్యాలు మరియు పప్పుధాన్యాల ప్రోత్సాహం పోషకాహార భద్రతను, వాతావరణ అనుకూలతను కూడా బలోపేతం చేస్తుందని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, రెవెన్యూ, భూగర్భ జలాలు, గ్రామీణాభివృద్ధి శాఖలకు రైతు వేదికలు, రైతు సమావేశాలు, క్షేత్ర ప్రదర్శనల ద్వారా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా పరిపాలన ఆదేశించింది. స్థానిక వ్యవసాయ-వాతావరణ పరిస్థితులు మరియు అందుబాటులో ఉన్న నీటి వనరులను ఆధారంగా చేసుకుని రైతులకు అనువైన పంటల ఎంపికపై మార్గనిర్దేశం చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచించింది. డ్రిప్ సాగు, స్ప్రింక్లర్ సాగు, వర్షపు నీటి సంరక్షణ, వ్యవసాయ చెరువులు, మల్చింగ్, నేల తేమ సంరక్షణ వంటి నీటి సంరక్షణ చర్యలను రైతులు అవలంబించాలని, తద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచి భూగర్భ జల వనరులను కాపాడాలని జిల్లా కలెక్టర్ కోరారు. శాస్త్రీయ సలహాలు, మెరుగైన పంట ప్రణాళిక, స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించే ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు ద్వారా రైతులకు సాధ్యమైన అన్ని సాంకేతిక సహాయాన్ని అందించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలిక వ్యవసాయ స్థిరత్వం మరియు రైతుల జీవనోపాధి మెరుగుదల కోసం భూగర్భ జల వనరుల సంరక్షణ, వాతావరణ అనుకూల వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో రైతులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సంస్థలు మరియు అన్ని భాగస్వాములు కలిసి పనిచేయాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.




# గ్రామాల్లో ఆశా కార్యకర్తలు నాణ్యమైన సేవలను అందించాలి

## డిఎంహెచ్ఓ పి. వెంకటరమణ

పెన్ పహాడ్ ఆగస్టు 04 (మనం న్యూస్): జాతీయ ఆరోగ్య మిషన్లో భాగంగా గ్రామాల్లో ఆశా కార్యకర్తలు,ఆరోగ్య సిబ్బందితో కలిసి నాణ్యమైన సేవలను అందించాలని డిఎంహెచ్ఓ పి.వెంకటరమణ అన్నారు మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రతి ఇంటికి ఆరోగ్య సేవలు చేరేలా కృషి చేయాలని ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు అన్ని రకాల టీకాలు 100శాతం పూర్తిగా అందేలా చూడాలని హెచ్పీవీ వ్యాక్సిన్ లక్ష్యాలను సాధించాలని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన మాత శిశు ఆరోగ్య సేవలు అందించాలని పోషకాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి తగిన చికిత్స అందించాలన్నారు క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించి పరీక్షలు నిర్వహించి చికిత్సకు అనుసంధానం చేయాలని 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి ఎన్సీడీ స్క్రీనింగ్ నిర్వహించి రక్తపోటు, మధుమేహం సాధారణ క్యాన్సర్లపరీక్షలను పూర్తి చేయాలని గ్రామ ఆరోగ్య పారిశుద్ధ్య పోషకాహార దినోత్సవం క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజన్ పగలకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే నిర్వహించి దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోనేలా చూడాలని ఆశా కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్య సేవలు మరింత సమర్థంగా అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాజేష్, పిహెచ్ఎన్ పద్మ, హెచ్ఈఓ లు తాడూరి వెంకన్న, ప్రభాకర్, సూపర్వైజర్ పూలమ్మ, ఎమ్మెల్ హెచ్ పి లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# కుమ్మర సంఘం సర్వసభ్య సమావేశానికి సన్నాహక సమావేశం

పెన్పహాడ్ ఆగస్టు 04 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టీ ఆర్ కే ఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన మండల కేంద్రం లో జరిగే మండలంలోని 29 గ్రామాల కుమ్మర సంఘం సర్వసభ్య సమావేశం విజయవంతం చేయడానికి మంగళవారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్స్లో సూర్యాపేట జిల్లా కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి సలిగంటి వీరేంద్ర అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు నాయకత్వంలో, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, కోశాధికారి ఆమంచి రాజలింగంతో పాటు రాష్ట్ర నాయకుల సూచనల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల కుమ్మర కులస్తులు కుటుంబ సమేతంగా ఆగస్టు 9న జరిగే సర్వసభ్య సమావేశానికి పెద్ద ఎత్తున హాజరై సంఘ బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. సంఘం అభివృద్ధి, సభ్యుల ఐక్యత, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో చీదెళ్ల గ్రామ సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్, జిల్లా కో-కన్వీనర్ ఖమ్మంపాటి మధు, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు సలిగంటి నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ నాగయ్య, సీనియర్ నాయకులు నీలకంఠం రవీందర్, మాజీ అధ్యక్షులు అర్రూరి ఎలమంచి, మాజీ ప్రధాన కార్యదర్శి నీలకంఠం శ్రీనివాస్, మాజీ ఉపాధ్యక్షులు సలిగంటి అరవింద్, వార్డు మెంబర్లు గొట్టిపర్తి గోపయ్య, వరికల్లు ప్రవీణ్, నాయకులు చలిగంటి పుల్లయ్య, నీలకంఠం జయరామకృష్ణ, నీలకంఠం మల్సూర్, ఇసుకపల్లి నారాయణ, గొట్టిపర్తి మధుసూదన్, నీలకంఠం జానకిరామ్, వెంకన్న, ఇసుకపల్లి ప్రసాద్, నీలకంఠం సత్యం, నీలకంఠం ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**కొండమల్లేపల్లిలో ఎమ్మెల్యే కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**



కొండమల్లేపల్లి మనం న్యూస్ ఆగస్టు 4 : దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.27,03,132 విలువైన కల్యాణ లక్ష్మి చెక్కులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సంబంధిత అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై వివాహ సమయంలో పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించడం వల్ల కుటుంబాలకు ఎంతో ఊరట లభిస్తోందన్నారు. ప్రజలకు హామీ ఇచ్చిన సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తూ, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సహాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు మూల సూత్రమని ఎమ్మెల్యే అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన వారు తప్పకుండా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సహాయాన్ని పొందాలని ఎమ్మెల్యే బాలు నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు, గుడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, జరుపుల శంకర్, సంబంధిత శాఖ అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి గ్రామపంచాయతీలే కేంద్రబిందువు

**ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం**

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**భీమనపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**గ్రామ సామాజిక నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



గుడిపల్లి, మనం న్యూస్ ఆగస్టు 4 : దేవరకొండ నియోజకవర్గం, గుడిపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ ఓ భవన నిర్మాణ పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. అనంతరం కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ కసిరెడ్డి శ్రావణి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన గ్రామ సామాజిక నీటి శుద్ధి కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి గ్రామపంచాయతీలు కీలకమైన వ్యవస్థ అని అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు అన్ని పరిపాలనా సేవలు ఒకే చోట అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. జనన, మరణ ధృవీకరణ పత్రాలు, కుటుంబ ధృవీకరణలు, పన్నుల చెల్లింపులు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల నిర్వహణ, సంక్షేమ పథకాల అమలు, గ్రామసభల నిర్వహణ, అభివృద్ధి పనుల ప్రణాళిక వంటి అనేక సేవలు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ భవనం ఉపయోగపడుతుందని చెప్పారు. గ్రామ ప్రజలు గ్రామసభల్లో చురుకుగా పాల్గొని గ్రామ అభివృద్ధికి సంబంధించిన తమ సమస్యలు, సూచనలు ప్రజాప్రతినిధులు మరియు అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్యాలయం కేవలం పరిపాలనా భవనం మాత్రమే కాకుండా గ్రామ అభివృద్ధికి మార్గనిర్దేశం చేసే ప్రజల వేదికగా నిలవాలని అన్నారు. అనంతరం ప్రారంభించిన "గ్రామ సామాజిక నీటి శుద్ధి కేంద్రాన్ని" పరిశీలించిన ఎమ్మెల్యే బాలు నాయక్ ట మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు కేవలం 5 రూపాయలకే ఒక క్యాన్ స్వచ్ఛమైన తాగునీరు అందించే ఈ కార్యక్రమం ఎంతో ఆదర్శవంతమైనదని కొనియాడారు. సురక్షితమైన తాగునీరు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన మంచినీరు అందించడం అభినందనీయమైన కార్యక్రమమని అన్నారు. కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ మరియు గ్రామ సర్పంచ్ కసిరెడ్డి శ్రావణి శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని స్వచ్ఛమైన తాగునీటిని వినియోగించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, గ్రామపంచాయతీ మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయిస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, స్థానిక గ్రామ సర్పంచ్ కసిరెడ్డి శ్రావణి శ్రీనివాస్ రెడ్డి, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సు, కారు ఢీ

**తృటిలో తప్పిన పెను ప్రమాదం**

**పలువురు విద్యార్థులకు గాయాలు**

పెన్ పహాడ్ ఆగస్టు 04(మనం న్యూస్) : విద్యార్థులతో వెళుతున్న ప్రైవేట్ పాఠశాల బస్సును నిర్లక్ష్యంగా, అతివేగంగా కారు నడుపుతున్న వ్యక్తి ఢీకొట్టగా విద్యార్థులకు పెను ప్రమాదం తప్పిన సంఘటన మంగళవారం మండలంలోని పొట్లపహాడ్ గ్రామ శివారులోని గంగమ్మ తల్లి ఆలయం సమీపంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే... సూర్యాపేట శాంతినగర్ లోని శ్రీ మారుతి విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలకు చెందిన స్కూలు బస్సు విద్యార్థులను ఎక్కించుకొని సాయంత్రం మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామ శివారులోని మూలమలుపు వద్దకు రాగానే నిర్లక్ష్యంగా, అతివేగంగా కారు నడుపుతున్న అనంతారం గ్రామానికి చెందిన బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బస్సుకు ఎదురుగా వచ్చి ఢీకొట్టాడు దీంతో బస్సులో ఉన్న పలువురు విద్యార్థులకు గాయాలు కాగా విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు ప్రమాదం జరిగిన వెంటనే కారు నడుపుతున్న శ్రీనివాస్ రెడ్డి కారును వదిలి అక్కడ నుండి వెళ్లిపోయాడని స్థానికులు తెలిపారు సమాచారం అందుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ప్రమాద స్థలానికి వచ్చి తమ పిల్లల క్షేమ సమాచారాన్ని తెలుసుకుంటూ కారు నడిపిన వ్యక్తి గురించి వాకబు చేస్తుండగా అన్నారం గ్రామానికి చెందిన నకిరేకంటి వెంకన్న (కే. కే) విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రేపటి నుండి ఈ రోడ్డుపై ఎలా తిరుగుతారో చూస్తానంటూ బెదిరింపులకు పాల్పడడంతో ఆందోళన చెందిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా తమకు అందిన ఫిర్యాదును మేరకు దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.






# ఏటీఏ 19వ మహాసభల ముగింపు వేడుకలు

**ఎం.వి. గోనా రెడ్డికి ఘనంగా ఆత్మీయ సన్మానం**

నల్లగొండ-ఆగస్టు 4 (మనం న్యూస్) : అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం, బాల్టిమోర్ నగరంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన ఏటీఏ 19వ మహాసభల ముగింపు వేడుకల సందర్భంగా తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (టీడీఎఫ్) ఇండియా చాప్టర్ చైర్మన్, కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎం.వి. గోనా రెడ్డికి ఆత్మీయ సన్మానం జరిగింది. తెలుగు సమాజానికి, విద్యా వికాసానికి మరియు సామాజిక అభివృద్ధికి ఆయన అందిస్తున్న విశేష సేవలను గుర్తించి, ఏటీఏ మరియు టీడీఎఫ్ ప్రతినిధులు ఆయనను వేదికపై ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎం.వి. గోనా రెడ్డి మాట్లాడుతూ"సముద్రాలు దాటినా మన తెలుగుదనాన్ని, ఆత్మీయతను గుండెల్లో పదిలపరుచుకున్న ప్రవాస భారతీయ తెలుగు సోదర సోదరీమణుల మధ్య ఈ సన్మానం స్వీకరించడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది. ఈ గౌరవాన్ని అందించిన ఏటీఏ మరియు టీడీఎఫ్ నిర్వాహకులకు, కార్యవర్గానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ ఆత్మీయ పురస్కారం నాకు మరింత ఉత్సాహాన్ని, స్ఫూర్తిని ఇచ్చింది. ఇదే ఉత్సాహంతో తెలంగాణ ప్రాంత సుస్థిరాభివృద్ధి, విద్యా రంగ పరిపుష్టి కోసం రాబోయే రోజుల్లో మరింత శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేస్తున్నాను అన్నారు. ఎం.వి. గోనా రెడ్డి చైర్మన్, తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (టీడీఎఫ్) ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్. డాక్టర్ భరత్అ ధ్యక్షుడు, తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం, అమెరికా,జయంత్ చల్లా అధ్యక్షుడు, అమెరికన్ తెలుగు అసోసియేషన్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఏమాత్రం నష్టం జరిగినా సహిజం

**వెంటనే తొలగించిన శిలాఫలకం తిరిగి ఏర్పాటు చేయాలి**

**ధ్వంసం చేసిన బేస్మెంట్ యధావిధిగా నిర్మించాలి**

**ధ్వంసం చేసిన కాంట్రాక్టర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయండి**

**టిఆర్ఎస్ పార్టీ,దళిత సంఘాల జేఏసీ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా**



నల్లగొండ - ఆగస్టు 4 (మనం న్యూస్) : కంచర్ల భూపాల్ రెడ్డి శాసనసభ్యులుగా గత కేసిఆర్ ప్రభుత్వం నల్లగొండలోని ప్రధాన వీధులు వెడల్పు చేసి అందమైన కూడళ్ళు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.. అందులో భాగంగా మర్రిగూడ బైపాస్ రోడ్డు వద్ద అప్పటికే ఉన్న,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలతో పాటు బుద్ధుని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి బుద్ధ వనం ఏర్పాటు చేసారు అందులో..చుట్టూ అందమైన, బొమ్మలు,పూ తోటలు, ట్యాబ్ జలపాతం,విద్యుత్ లైట్లతో ఎంతో అందంగా, ఏర్పాటు చేసారు,సెలవు రోజుల్లో తల్లి తండ్రులు తమ పిల్లలతో వచ్చి ఫోటోలు దిగి ఆనందించేవారు. కానీ నేడు. బైపాస్ రోడ్డు కోసమని, కాంట్రాక్టర్, గత ప్రభుత్వం అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని తీసి వేసి ఆ కూడలిని తొలగించే ప్రయత్నం చేయగా. స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తో పాటు దళిత సంఘాల నాయకులు అడ్డుకొని ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,స్థానిక మంత్రి, తమ అనుయాయుల, భూముల కొరకు, రింగ్ రోడ్ అని చెప్పి నగరం నుండి, ఎంతోమంది, ప్లాట్లకు నష్టం కలిగించే విధంగా ఇక్కడి నుండి రోడ్డు నిర్మాణం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు, ఇక్కడ ఏర్పాటుచేసిన అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఏమాత్రం నష్టం జరిగినా తాము సహించబోమని... వెంటనే తొలగించిన శిలాఫలకం తిరిగి ఏర్పాటు చేయాలని, ధ్వంసం చేసిన బేస్మెంట్ యధావిధిగా నిర్మించాలని పట్టుబట్టడంతో...పాటు కాంట్రాక్టర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ధర్నాకు దిగడంతో...ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీనితో అధికారుల తో మాట్లాడిన పోలీసులు కాంట్రాక్టర్ తో తొలగించిన శిలాఫలకాలాన్ని తిరిగి ఏర్పాటు చేశారు అప్పటికప్పుడే బేస్మెంటును తిరిగి కాంక్రీట్ తో నిర్మించారు. ఈ ఆందోళన లో స్థానిక కార్పొరేటర్ దొడ్డి రమేష్, మాజీ ఎంపీపీ బొజ్జ వెంకటయ్య, పెరిక కరణ్ జయరాజ్, సిపిఎం నాయకులు పాలడుగు నాగార్జున, ఎమ్మార్పీఎస్ నాయకులు, బకరం శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు అయితగోని జనార్దన్, మాజీ కౌన్సిలర్ గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, బీపంగి యాదయ్య, కదారి యాదయ్య బొజ్జ దేవయ్య లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.